# దేవుడు మన స్వాస్థ్యము

**స్తుతి**—దేవుడు ఏమైయున్నాడో దానినిబట్టి, దేవుని యొక్క గుణగణాలనుబట్టి, ఆయన నామమునుబట్టి, ఆయన స్వభావమునుబట్టి ఆయనను స్తుతించుదాము.

**దేవుని గుణ లక్షణములు**—దేవుడు మనకు స్వాస్థ్యమైయున్నాడు.

**నిర్వచనము**—జన్మహక్కు, వారసత్వము మరియు భాగము.

**లేఖన భాగములు**—విలాపవాక్యములు 3:23-24, ఎఫెసీయులకు 1:11-14, తీతుకు 3:4-7, I పేతురు 1:3-5

**పాపములు ఒప్పుకొనుట**—మౌనముగా దేవుని యెదుట మన పాపములను ఒప్పుకుందాము. మనము మన పాపములను ఒప్పుకొనినయెడల ఆయన నమ్మదగినవాడును, నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును. I యోహాను 1:9 (NASB)

**కృతజ్ఞతలు చెల్లించుట**—దేవుడు చేసిన ప్రతి కార్యములకు ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుదాము. ప్రతి విషయమునందు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి. ఈలాగు చేయుట యేసుక్రీస్తునందు మీ విషయములో దేవుని చిత్తము. 1 థెస్సలొనీకయులు 5:16

**మధ్యవర్తిత్వము**—ఇతరుల తరుపున ప్రార్ధించుటకు దేవుని వద్దకు వద్దాము.

**మన స్వంత పిల్లల కొరకు**—ఒక్కొక్క తల్లి ఒక్క బిడ్డ కొరకు ప్రార్ధించాలి. మొదట దేవుని వాక్యాన్ని పెట్టి ప్రార్ధించాలి. ఆ తర్వాత వారియొక్క ప్రత్యేకమైన ప్రార్ధనావసరత కొరకు ప్రార్ధించాలి.

**లేఖన భాగము**—యెహోవా, తన స్వాస్థ్యభాగము, పానీయభాగము నీవేయని మరియు తన భాగమును కాపాడుచున్నవాడవు కూడా నీవేయని _____ అతడు /ఆమె తెలిసికొనునట్లు కృపనియ్యుము ప్రభువా. (కీర్తనలు 16:5)

మొదటి తల్లి ఎంపిక చేసిన బిడ్డ యొక్క ముఖ్యమైన ప్రార్ధనావసరత

రెండవ తల్లి ఎంపిక చేసిన బిడ్డ యొక్క ముఖ్యమైన ప్రార్ధనావసరత

మూడవ తల్లి ఎంపిక చేసిన బిడ్డ యొక్క ముఖ్యమైన ప్రార్ధనావసరత

**ఉపాధ్యాయులు / పాఠశాల సిబ్బంది**—ఈ క్రింది వాక్యమును బిడ్డల కొరకు పెట్టి ప్రార్ధించండి.

లేఖన భాగము ______ చీకటిలో నుండి వెలుగులోనికి సాతాను అధికారము నుండి దేవుని వైపునకు తిరిగి, నీ యందలి విశ్వాసముచేత, పాపక్షమాపణను, పరిశుద్ధపరచబడిన వారిలో స్వాస్థ్యమును పొందునట్లు వారి కన్నులు తెరువుము దేవా! అపొస్తలులుల కార్యములు 26:18.

## పాఠశాల యొక్క అవసరతలు

1. మీ పాఠశాలలో ఆత్మీయ ఉజ్జీవము కొరకు మరియు ఆధ్యాత్మిక మేల్కొలుపు కొరకు ప్రార్ధించండి.
2. మీ పాఠశాలలో టీచర్లు మరియు విద్యార్ధుల యొక్క క్షేమము కొరకు ప్రార్ధించండి.
3. మీ పాఠశాలలోని ఇతర ప్రార్ధనావసరతల కొరకు ప్రార్ధించండి.

Moms in Prayer INTERNATIONAL
మామ్స్ ఇన్ ప్రేయర్

## ప్రార్థించే తల్లుల ప్రార్ధనావసరతలు

1. ప్రపంచములో ఉన్న ప్రతి పాఠశాల ప్రార్ధన చేత కప్పబడాలి మరియు ప్రార్ధించే గుంపులు నిలకడగా ఉండాలి అని ప్రార్ధించండి.
2. ఈ పరిచర్య దేవుని కాపుదలలో వుండునట్లు మరియు పవిత్రతతోను, ఐక్యతతోను ఉండునట్లు ప్రార్ధించండి.
3. ఈ పరిచర్యలో అనేకమైన ప్రార్ధించే గుంపులను సన్నద్ధము చేయడానికి, అనేక దేశాలకు ఈ పరిచర్య చేరుటకు మరెంతో మంది దాతలు ఈ పరిచర్యలో పాలిభాగస్తులవుటకు ప్రార్ధించండి.

**ప్రార్ధనా సహవాసములో మనము ప్రార్ధించే ప్రతి అంశము ఈ సహవాసములోనే గుప్తంగా ఉంటుంది.**